# ఆర్‌కే ఇంజనీరింగ్ కళాశాలలో వర్క్‌షాప్





**వర్కుషాపు ప్రదర్శనలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులకు తమ ప్రయోగాలను వివరిస్తున్న**

**ఇబ్రహీంపట్నం,జనవరి 7 (కెఎన్ఎన్) :** కేతనకొండ ఆర్కె ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఫ్యూచర్ ఎన్‌డీటీ సహకారంతో రెండు రోజుల పాటు నాన్ డిస్ట్రక్టివ్ టెస్టింగ్ వర్కుషాపు నిర్వహించారు. ఫ్యూచర్ ఎన్టీటీ సంస్థ వారు నిష్ణాతులైన ప్రతినిధులచే బీ టెక్ మెకానికల్, డిప్లొమా చదువుతున్న విద్యార్థులకు వివిధ రకాల నమూనాలతో ప్రయోగాత్మకంగా నాన్ డిస్ట్రక్టివ్ టెస్టింగ్ గురించి వివరించారు. ఈ కోర్సు చేయడం వలన ఎటువంటి సంస్థలలో ఉద్యోగాలను సంపాదించవచ్చో తెలియజేశారు. విద్యార్థులు చాలా ఆసక్తితో నమూనా లను తిలకించారు. ఈ కార్యక్రమంలో కలాశాల సెక్రటరీ డాక్టర్ మహేంద్రనాథ్, ప్రిన్సిపాల్ కె రామకృష్ణయ్య, ఏవో డాక్టర్ వికే రంగయ్య, మెకానికల్ విభాగ అదిపతి వీ రవికుమార్,లు విద్యార్థులు మంచి సూచనలు గురించి తెలిపారు.

విజయవాడ ఆంధ్రప్రభ Sun, 08 January 2017
epaper.prabhanews.com//c/15953518

# ఎన్డీటీ కోర్సుతో ఉపాధి అవకాశాలు

కేతనకొండ(ఇబ్రహీంపట్నం): నాన్ డిస్ట్రిక్టీవ్ టెస్టింగ్ (ఎన్డీటీ) కోర్సుతో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని కరస్పాండెంట్ ఎం.మహేంద్రనాథ్ అన్నారు. కేతనకొండ ఆర్కే ఇంజినీరింగ్ కళాశాలలో ఎంఈసీ ఫ్యూచర్ ఎన్డీటీ వారి ఆధ్వర్యంలో రెండు రోజుల వర్క్‌షాపు శనివారం ముగిసింది. నిష్ణాతులైన ప్రతినిధులచే నిర్వహించిన వర్క్‌షాపులో వివిధ అంశాలపై అవగాహన కలిగించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణయ్య, ఏవో డాక్టర్ వి.కె.రంగయ్య, మెకానికల్ విభాగాధిపతి రవికుమార్ పాల్గొన్నారు.

సాక్షి
Sun, 08 January 2017
epaper.sakshi.com//c/15953315

# నాన్ టీచింగ్‌పై శిక్షణ

ఇబ్రహీంపట్నం, జనవరి 7: విద్యార్థులు ఉన్నత స్థాయి సాధించేందుకు ఇంజనీరింగ్ కళాశాల చేస్తున్న సేవలను విద్యార్థులు వినియోగించుకుని అభివృద్ధి చెందాలని ఎన్‌డిటి సంస్థ సెక్రటరీ, కళాశాల కార్యదర్శి మహేంద్ర నాథ్ తెలిపారు. మండలంలోని కేతన కొండ గ్రామం ఆర్‌కె ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాన్ టీచింగ్‌పై శిక్షణ శిబిరం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె రంగయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మహేంద్రనాథ్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ డిప్లొమా విద్యార్థులు చదువుతోపాటు నాన్ టీచింగ్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

# మైలవరం

## కలెక్టరేట్ ముట్టడి విజయవంతానికి పిలుపు

**రెడ్డిగూడెం:** మచిలీపట్నంలోని కుమ్మర్ల స్థల వ్యవహారంపై ఈ నెల 9 తేదీన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ కుమ్మర యువసేన ఉపాధ్యక్షుడు బొమ్మెన కోటేశ్వరరావు తెలిపారు. వేలాది కుటుంబాలు ఆ స్థలంలో జీవనోపాధి పొందుతున్నాయని, ఆ స్థలంలో స్టేడియం నిర్మాణం చేయాలని చూడటం అన్యాయమన్నారు. ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ముగ్గుల పోటీలు

**గొల్లపూడి:** గొల్లపూడి పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న ఎంపీయూపీ పాఠశాల విద్యార్థులకు ముగ్గుల పోటీలను శనివారం నిర్వహించారు. బాలికలు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటి బహుమతిని కె.దుర్గారత్నం, ద్వితీయ బహుమతి కె.భవానీ, తృతీయ బహుమతిని జి.భార్గవి గ్రూపులు సాధించాయి. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీమన్నారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వృద్ధులను గౌరవించాలి



మాట్లాడుతున్న న్యాయమూర్తి వరలక్ష్మి

**మైలవరం, న్యూస్‌టుడే:** వయో వృద్ధుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని మైలవరం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి ఎస్.వరలక్ష్మి అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్స్ సిటిజెన్స్ హక్కులపై మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వృద్ధులను గౌరవిస్తూ వారి హక్కులకు భంగం వాటిల్లకుండా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ లబ్ధిదారులపై ఆరా

**రెడ్డిగూడెం:** గతంలో ఆరోగ్యశ్రీ పథకంలో లబ్ధి పొందిన వారి గురించి విజిలెన్సు, ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు విచారణ చేస్తున్నారు. విజిలెన్సు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం రెడ్డిగూడెం తహసీల్దార్ కార్యాలయంలో విజిలెన్సు సీఐ పి.వెంకటేశ్వర్లు బృందం ఆరోగ్యశ్రీ పథకంలో లబ్ధి పొందిన వారికి సంబంధించిన రికార్డులు తనిఖీ చేసినట్లు తెలిసింది. లబ్ధి పొందిన వారికున్న ఆస్తులు, ఆదాయాలు తదితర అంశాలపై విచారణ చేస్తున్నట్లు సమాచారం.

### సినిమాలు

**సంఘమిత్ర:** నాన్న నేను నా బాయ్‌ఫ్రెండ్స్
**నారాయణ:** ఇంట్లో దెయ్యం నాకేం భయం

## రహదారిపై రాళ్లు



**సమస్య:** మైలవరం ఎస్వీఎస్ నగర్ రహదారిలో మురుగు కాలువ గోడ విరిగిపడితే తొలగించి రాళ్లను రహదారిపై వేశారు. అసలే ఇరుకు రహదారి కావటంతో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురుపడినా తప్పుకోడానికి ఇబ్బందులు తప్పడం లేదు- **సుబ్బారావు, మైలవరం**

**సమాధానం:** రాళ్లను తొలగిస్తాం. డ్రైనేజీ గోడ కట్టాలని పక్కకు తొలగించారు. తొందరలోనే సమస్యను పరిష్కరిస్తాం **- రఫీ, పంచాయతీ కార్యదర్శి**

## కదలని మురుగు



**సమస్య:** మైలవరం ఎంపీడీవో కార్యాలయం వెనుక ప్రహరీకి ఆనుకుని ఉన్న గోడ పక్కన మురుగు నీరు ముందుకు పారక పెద్ద ఎత్తున పేరుకుపోతోంది. మురుగులో దోమలు పెరిగి విజృంభిస్తుండటంతో పాటు దుర్గంధం వెదజల్లుతోంది. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలి **- సాంబశివరావు, మైలవరం**

**సమాధానం:** మురుగు తొలగించటానికి చర్యలు తీసుకుంటాం. కొందరు మురుగు ముందుకు పారనివ్వకపోవడంతో పేరుకుపోయింది. త్వరలోనే సమస్యకు పరిష్కారం చూపుతాం. **- ఉమామహేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

### మీరూ స్పందించండి

**మండల పరిధిలో గల గ్రామాల్లో ప్రజలకు నిత్యం ఎదురవుతున్న సమస్యల్ని అధికారులు, పాలకుల దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' మీకు సహకారం అందిస్తుంది. ఆయా సమస్యల ఫొటో, వివరాలు, పేరు, ఊరును వాట్సాప్ ద్వారా మాకు పంపితే సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి ప్రయత్నిస్తాం.**

**వాట్సాప్ నెంబర్లు: మైలవరం: 80085 74705, ఇబ్రహీంపట్నం: 8008574656**

## రాకపోకలకు అంతరాయం



**సమస్య:** మైలవరం తారకరామానగర్‌లోని 10వ లైనులోని కొన్ని రహదారుల్లో గ్రావెల్ రహదారులపై రబ్బీస్ తోలి గుట్టలుగా వదిలేశారు. కొన్ని గుట్టలను రహదారిపై సర్దకపోవడంతో రాకపోకలు సాగించడానికి చాలా ఇబ్బంది పడుతున్నాం. ప్రమాదాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. **- రామారావు, మైలవరం**

**సమాధానం:** గుట్టలను వదిలేసిన మాట వాస్తవమే. సర్ధించి సమస్యను పరిష్కరిస్తాం. వాహనాలు రాకపోకలు సాగించడానికి అనువుగా చేస్తాం. **- రఫీ, కార్యదర్శి**

## నో పార్కింగ్ బోర్డు ఎదుటే వాహనాలు



**సమస్య:** మైలవరంలోని పలు ప్రాంతాల్లో నో పార్కింగ్ బోర్డులు పెట్టినా వాటి ఎదురుగానే పార్కింగ్ చేయటం, వ్యాపారాలు నిర్వహించటం వంటివి చేసి ఇబ్బంది కలిగిస్తున్నారు **- నాగేశ్వరరావు, మైలవరం**

**సమాధానం:** పార్కింగ్ బోర్డుల ఎదుట వాహనాలు నిలిపేవారికి జరిమానాలు విధిస్తున్నాం. భవిష్యత్తులో మరిన్న గట్టి చర్యలు చేపడతాం. **- రామకృష్ణ, ఎస్సై**

# ముందస్తు సంక్రాంతి సంబరాలు



గంగిరెద్దుకు పూజలు



విజేతలకు బహుమతుల అందజేత



బహుమతి పొందిన ముగ్గు

**మైలవరం:** మైలవరం శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో శనివారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. మూడ్రోజుల పాటు ప్రజలు జరుపుకునే కార్యక్రమాలను ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి నిర్వహించారు. భోగి మంటలు వేసి, పాటలు పాడారు. బసవన్నకు పూజలు, సంక్రాంతి ముగ్గులు, కోలాటం, భోగి పండ్లతో విద్యార్థులకు దీవెనలు వంటి కార్యక్రమాలను ఉత్సాహంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ టి.శేషుబాబు మాట్లాడుతూ విద్యార్థులకు పండుగ విశిష్టతను తెలియజేయటం కోసమే అన్ని మతాల పండుగలను నిర్వహిస్తున్నామని చెప్పారు. తెలుగు సంప్రదాయాలకు ప్రతీకగా ఉన్న భోగి, సంక్రాంతి విశిష్టతల గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో రీజినల్ ఇన్‌ఛార్జి ఎం.గురుప్రసాద్, పాఠశాల డీన్ కె.శ్యాంసన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

**మైలవరం, న్యూస్‌టుడే:** సంక్రాంతి పండుగ సందర్భంగా మైలవరంలోని అమరావతి మహిళా మండలి ఆధ్వర్యంలో స్థానిక సాయిబాబా మందిరం వద్ద శనివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. పోటీల్లో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని ముగ్గులు వేశారు. 90 మంది మహిళలు వేసిన ముగ్గుల్లో 3 ఉత్తమ ముగ్గులను ఎంపిక చేశారు. సీహెచ్ సుమిత్ర (ప్రథమ), పి.స్రవంతి (ద్వితీయ), టి.ఉషా (తృతీయ) బహుమతులను అందుకున్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకురాళ్లు మాట్లాడుతూ తెలుగింట సంప్రదాయాలను ప్రోత్సహించడానికే ముగ్గుల పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షురాలు సీహెచ్ విజయలక్ష్మి, ఉపాధ్యక్షురాలు సత్యబాలాకుమారి, కార్యదర్శి కోయసుధ, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన కార్యశాల

**కేతనకొండ(ఇబ్రహీంపట్నం), న్యూస్‌టుడే:** స్థానిక ఆర్‌కే కళాశాల ఆవరణలో నిర్వహించిన నాన్ డిస్ట్రక్టివ్ టెస్టింగ్ కార్యశాల (వర్క్ షాపు) శనివారంతో ముగిసింది. హైదరాబాద్‌కు చెందిన ఫ్యూచర్ నాట్ సంస్థ రెండు రోజుల పాటు ఈ కార్యశాల నిర్వహించింది. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యదర్శి మహేంద్రనాథ్ మాట్లాడుతూ బీటెక్ మెకానికల్, డిప్లమా విద్యార్థులు సాంకేతిక పరంగా వస్తున్న మార్పుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యా సంవత్సరం ముగియగానే కొలువులు సాధించేందుకు అవసరమైన కోర్సులను విద్యార్థులు కళాశాలలో ఉన్న సమయంలోనే నేర్చుకోవాలన్నారు. మెకానికల్ రంగంలో వస్తున్న విస్తృత మార్పులను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని సూచించారు. వేగంగా మారుతున్న రంగాల్లో మెకానికల్ రంగం ఒకటని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## 'నగదు రహితంతో ముప్పతిప్పలు'



సమస్యలను తెలుసుకుంటున్న ఐద్వా సంఘ సభ్యులు

**కొండపల్లి(ఇబ్రహీంపట్నం), న్యూస్‌టుడే:** సాంకేతికతను సంక్షేమ పథకాల్లో జోడించినపుడు ఎదురయ్యే ఇబ్బందులను ముందుగా గ్రహించాల్సిన నైతిక బాధ్యత ప్రభుత్వానికి ఉందని డీవైఎఫ్ఐ, ఐద్వా, సీఐటీయూ బృంద సభ్యులు అన్నారు. రేషన్ దుకాణాల్లో తలెత్తుతున్న సమస్యలను స్వయంగా పరిశీలించడానికి కొన్ని రేషన్ దుకాణాలను ఈ బృందం శనివారం సందర్శించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ సరకులు ఇవ్వడానికి గత సంవత్సరం బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టారని, అనంతరం ఐరిష్ అన్నారని, ఇప్పుడు నగదు రహితం అంటూ ప్రజలకు ముప్పతిప్పలు పెడుతున్నారని విమర్శించారు. కేంద్రం మెప్పు కోసం రాష్ట్రం, రాష్ట్రం మెప్పు కోసం జిల్లా అధికార యంత్రాంగం ఈ హడావుడి కార్యక్రమాలను ప్రజలపై రుద్దుతున్నారని విమర్శించారు. ఓ పద్ధతిని ప్రవేశపెట్టే ముందు వచ్చే ఇబ్బందులను పరిష్కరించే విధంగా అధికారులు ఉండాలని పేర్కొన్నారు. ప్రస్తుతం నగదు రహిత రేషన్ విధానంతో ప్రజలు సాంకేతిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న సంగతి అధికార్లకు, ప్రజాప్రతినిధులకు తెలిసినా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ప్రస్తుత విధానంలో ప్రజలు పడుతున్న బాధలను తమ బృందం సంబంధిత శాఖల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తుందని వివరించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి బాషా, ఐద్వా గ్రామ కార్యదర్శి పార్వతి, సీఐటీయూ నాయకులు నారాయణ, మల్లెల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు దినపత్రిక మరియు తెలుగువెలుగు, బాలభారతం, అన్నదాత మాస పత్రికలు
కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
80085 50708, 97047 60995, 91775 35318
ప్రతిరోజు ఉదయం 10గం॥ నుండి సాయంత్రం 6 గం॥ వరకు
ఈనాడు టోల్‌ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి 1800-425-8888
ప్రతిరోజు ఉదయం 9 గం. నుండి సాయంత్రం 5.30 గం. వరకు